ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం, జనవరి 9, 2026 పేజీలు: 11


## రహదారి భద్రత నియమాలను ప్రతీ ఒక్కరు పాటించాలి

-హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 08. (ప్రజాజ్యోతి)** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డిలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు.

వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ తమ పాఠశాలల నుంచి ర్యాలీగా బయలుదేరి నిజాంసాగర్ చౌరస్తా వద్ద చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర రహదారి భద్రత ప్రాముఖ్యతపై ప్రసంగించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

- మిగతా 2లో..

## తప్పులు లేకుండా పక్కాగా తుది ఓటరు జాబితా ఉండాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ఆర్మూర్ జనవరి 08(ప్రజాజ్యోతి) ఆర్మూర్ మున్సిపల్ లో త్వరలో జరిగే ఎన్నికల విధులలో ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావు లేకుండా తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, కమిషనర్ శ్రావణి, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు

- మిగతా 2లో..

## రక్తదానం చేసి తలసేమియా వ్యాధి చిన్నారులను కాపాడాలి

-మెగా రక్తదాన శిబిరంలో యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలి

- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



2 లో

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

-పోడు భూముల సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం

-వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

2 లో



## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



2 లో

# రహదారి భద్రత నియమాలను ప్రతీ ఒక్కరు పాటించాలి

విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకుని తల్లిదండ్రులు, సమాజానికి కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని కోరారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గినట్లు తెలిపారు. ఈ సంఖ్య మరింత తగ్గేలా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు, వాహనదారులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.

ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్‌తో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టినట్లవుతుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి, విద్యార్థులు,రవాణా శాఖ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి తలసేమియా వ్యాధి చిన్నారులను కాపాడాలి

కామారెడ్డి ప్రతినిధి జనవరి 8. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సూపరిడెండ్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సోమవారం 12వ తారీకు రోజున లక్ష్మి దేవి గార్డెన్స్ లో ఉదయం 09 గంటల నుండి నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్లను సూపరిడెండ్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా యువత తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తున్న ఈ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని ఎక్కువ సంఖ్యలో రక్తదానం చేయాలని పిలుపును ఇచ్చారు.2023 నుండి 2025 వరకు ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని ఎస్పి రాజేశ్ చంద్ర కి ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా తల సేమియా పురస్కారం 2026 ను ఎస్పీకి అందజేయడం జరిగింది.చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్,ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు డాక్టర్ బాలు,జమీల్,డాక్టర్ అనీల్, డాక్టర్ వేదప్రకాష్,ఎర్రం చంద్రశేఖర్, గంప ప్రసాద్,పర్ష వెంకటరమణ లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**గాంధారి, జనవరి 8 (ప్రజాజ్యోతి)**

పోడు భూముల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి స్పష్టం చేశారు. గాంధారి మండల కేంద్రంలో గురువారం పోడు భూముల రైతులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సమావేశం ఏర్పాటు చేయగా, పలువురు రైతులు తమ సమస్యలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తులను సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పది కౌంటర్లలో సమర్పించాలని అధికారులు సూచించారు.సమావేశంలో కోదండ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని అన్నారు. ఆనాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం నుంచి నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వరకు రైతుల సంక్షమానికే కాంగ్రెస్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఇందిరాగాంధీ పేదలకు భూములు పంపిణీ చేశారని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉచిత విద్యుత్, రుణమాఫీ, జాతీయ ఉపాధి హామీ వంటి పథకాలు అమలయ్యాయని గుర్తు చేశారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షమానికి అనుక్షణం పనిచేస్తోందని తెలిపారు. రైతులకు ఇబ్బందిగా మారిన 'ధరణి' వ్యవస్థను రద్దు చేసి 'భూభారతి' పథకం ద్వారా భూ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపనున్నట్లు వెల్లడించారు. పోడు భూముల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుతూ పోడు భూముల సమస్యల పరిష్కారానికి రేవంత్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు. పోడు భూముల రైతుల ప్రతి సమస్యను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేందర్, గాంధారి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొట్టు మోతిరం నాయక్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



## తప్పులు లేకుండా పక్కాగా తుది ఓటరు జాబితా ఉండాలి

అనుగుణంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 12వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఒక్క ఓటు కూడా ఎంతో కీలకం అయినందున, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుండి తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో బోగస్ ఓటర్లకు తావు లేకుండా క్షత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. ఉద్దేశ్యపూర్వకంగా, నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ అనవసర తప్పిదాలకు తావు కల్పిస్తే, సంబంధిత బూత్ లెవెల్ అధికారులను, సూపర్వైజర్లను, ఇతర అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. తుది జాబితా వెలువరించడానికి ముందే సవరించిన డ్రాఫ్ట్ పబ్లికేషన్ ను ర్యాండమ్ గా చెక్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అవసరమైతే రెవెన్యూ అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. పారదర్శకతను పాటిస్తూ, అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని హితవు పలికారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నాటి నుండి, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో తహసిల్దార్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 8. (ప్రజాజ్యోతి)**



ప్రతి నెల నిర్వహించే తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును పరిశీలించి, సంబంధిత రిజిస్టర్‌లో సంతకం చేశారు.

ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జానకంపేటలో అక్రమ ప్లాస్టిక్ పరిశ్రమ.

## అనుమతులు లేకుండా కొనసాగుతుండటంతో నోటీసులు.







**బోధన్ జనవరి 08 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలో ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన అనుమతులు లేకుండా కొనసాగుతున్న అక్రమ ప్లాస్టిక్ వ్యర్థాల ప్రాసెసింగ్ పరిశ్రమపై అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్ గురువారం పరిశ్రమ నిర్వాహకులకు అధికారిక నోటీసులు జారీ చేశారు. గ్రామ ప్రధాన రహదారి పక్కనే, నివాస ప్రాంతానికి అతి సమీపంలో గత ఏడాది కాలంగా ఈ పరిశ్రమ నిర్విరామంగా కొనసాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి భారీగా ప్లాస్టిక్ వ్యర్థాలను తరలించి, వాటిని చిన్న తునకలుగా మార్చి ఆటోమొబైల్, టెక్స్‌టైల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సరఫరా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ పరిశ్రమకు గ్రామపంచాయతీ, పరిశ్రమల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, ఫైర్ సేఫ్టీ, విద్యుత్ శాఖల అనుమతులు లేవని స్పష్టమైంది. దీంతో గ్రామ ప్రజలు వాయు కాలుష్యం, దుర్వాసన, నీటి కాలుష్యం వంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్ మాట్లాడుతూ, మూడు రోజులలోపు అన్ని చట్టబద్ధమైన అనుమతులు సమర్పించాల్సిందిగా, లేకపోతే పరిశ్రమను మూసివేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశ్రమ వల్ల గ్రామ ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని ఆయన తెలిపారు. ఈ చర్యలతో జానకంపేట గ్రామంలో అక్రమ పరిశ్రమలపై అధికారులు దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. నోటీసులపై పరిశ్రమ నిర్వాహకులు ఎలా స్పందిస్తారన్నది వేచి చూడాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాజకీయాల ముసుగులో మాఫియా రచ్చ

- పర్యావరణ ప్రజా సేకరణలో రాజకీయాల కుమ్ములాట
- ప్రజా సమస్యలను పక్కనపెట్టి, పరోక్ష అనుమతిని ఇస్తున్న బడా లీడర్లు
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడి నోటి దూలతో ప్రతిపక్షలపై విరుచుకుపడ్డాడు
- బిజెపి ఎమ్మెల్యేకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్



భిక్కనూరు,జనవరి 8( ప్రజాజ్యోతి)

భిక్కనూరు మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల శాఖ సమావేశంలో, బుధవారం రోజు మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ వ్యతిరేకంగా జరిగినటువంటి ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో,మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు,ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, యువకులు, రైతులు, అన్ని గ్రామాల ప్రజలు పార్టీలకతీతంగా ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది."ఫార్మా కంపెనీ వద్దు అబక్రీశ్రీ- వ్యవసాయమే ముద్దు" అనే నినాదంతో ప్రజలు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ విక్టర్,పర్యావరణ అధికారి సమక్షంలో ప్రజాభిప్రాయణా సేకరణ కార్యక్రమంలో, అక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్థానిక ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, అక్కడ ఉన్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన కూడా నోటి దూలతో విరుచుకుపడ్డాడు. అంతేకాకుండా ఇతర పార్టీ నాయకులపై కూడా దురుసుగా ప్రవర్తిస్తూ, అక్కడ గొడవ సృష్టించాడు. ఒక మండల నాయకుడిగా ఉండి మండల ప్రజల సమస్యల గురించి పట్టించుకోవాల్సింది పోయి సొంత లాభం కోసం అక్కడ జనాలను తప్పుదోవ పట్టిస్తూనే, పరోక్షంగా పరిశ్రమకు అనుమతి ఇచ్చే విధంగా ప్రవర్తిస్తూ, నూతనంగా స్థాపించే 25 పరిశ్రమలకు అనుమతిని ఇచ్చే విధంగా అతని వైఖరి కనబడింది అని స్థానిక విద్యావేత్తలు, నాయకులు మండిపడ్డారు. కాబట్టి కాంగ్రెస్ మండల అధ్యక్షుడి హోదాలో ఉండి, బిజెపి పార్టీని ఎమ్మెల్యేను దూషించడం పట్ల బీజేపీ కార్యకర్తలు మండిపడుతూ, కాటిపల్లి వెంకట రమణారెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల శాఖ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు,గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి: అనిల్ పటేల్



రాజంపేట జనవరి 8 (ప్రజా జ్యోతి)

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల సమగ్ర అభివృద్ధికి బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజంపేట మండల అధ్యక్షుడు అనిల్ పటేల్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో పార్టీ నాయకులు రాజంపేట తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ పటేల్ మాట్లాడుతూ, తెలంగాణలో సగానికి పైగా జనాభా ఉన్న బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో ఖర్చు కాకపోవడంతో బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. బీసీలకు ప్రత్యేక చట్టబద్ధతతో కూడిన సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవి ఎన్నిక

### అధ్యక్షుడిగా మట్ట శ్రీనివాస్



బీబీపేట మండల్ ప్రజా జ్యోతి జనవరి 8

బీబీపేట మండల కేంద్రంలో గురువారం రోజున సర్పంచుల ఫోరం అధ్యక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో మండల సర్పంచులు అందరూ కలిసి అధ్యక్షునిగా మట్ట శ్రీనివాస్ ఉపాధ్యక్షుడిగా ధర్మగారి రాజాగౌడ్ ప్రధాన కార్యదర్శిగా ఏదుల్ల సాత్విక సాయికుమార్, కోశాధికారిగా చెప్యాల రాజేష్, సలహాదారులుగా గౌటి దేవయ్య, గొబ్బూరు సుధారాణి బాపురెడ్డి, రామగల్ల నాగరాజు, ఆకుల హరీష్, ధరణి లక్ష్మి శ్రీనివాస్, తలారి ప్రవిత శ్రీనివాస్ లు గా ఎన్నుకోవడం జరిగింది.

# నిరుపేద ముస్లిం కుటుంబానికి ఆర్థిక సహాయం

## సామాజిక సేవలో ముందుండే మియాపూర్ శశికాంత్



బాన్సువాడ / బీర్కూర్ ఆర్సీ, జనవరి 08 (ప్రజా జ్యోతి):

ఎదిగిన కొద్దీ ఒదగాలనే నానుడిని అక్షరాలా ఆచరిస్తూ, సామాజిక సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు బీర్కూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు మియాపూర్ శశికాంత్. వ్యాపార రంగంలో స్థిరపడినప్పటికీ, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయ, సామాజిక రంగాల్లో చురుగ్గా ముందుకుసాగుతున్నారు.ఇతరులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు 'మనకెందుకు' అని పక్కకు తప్పుకునే పరిస్థితుల్లో, యూత్ ఐకాన్‌గా పేరొందిన మియాపూర్ శశికాంత్ మాత్రం సహాయం చేయడంలో ఎప్పుడూ ముందువరుసలో ఉంటారు. తాను చేసిన సహాయాన్ని ప్రచారం చేసుకోవడం ఆయనకు ఇష్టం ఉండదు. అయినప్పటికీ, ఆయన సేవా కార్యక్రమాలకు బీర్కూర్ గ్రామ యువత మేము సైతం అంటూ అడుగులు కలుపుతూ వెన్నంటే నిలుస్తున్నారు.ఇటీవల బీర్కూర్ గ్రామానికి చెందిన మైనారిటీ వర్గానికి చెందిన సయ్యద్ హుస్సేన్ తన కూతురు వివాహం నిర్వహించగా, ఆర్థిక ఇబ్బందుల కారణంగా తీవ్రంగా నలుగుతున్న విషయం గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువజన అధ్యక్షులు మియాపూర్ శశికాంత్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై స్పందించిన ఆయన వెంటనే తనవంతుగా రూ. 6,000/-ల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మియాపూర్ శశికాంత్ మాట్లాడుతూ,"గ్రామంలో పేదవారికి ఏ అవసరం వచ్చినా నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. పెద్ద సమస్యలు ఉన్నట్లయితే బాన్సువాడ మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పరమేష్ పంతులు, వార్డు సభ్యులు కోరిమే రఘు, కోర్రి ప్రశాంత్ యాదవ్, అరిగే భాస్కర్, యువకులు ఆవారి ప్రవీణ్, పృథ్వీ గౌడ్, అశోక్, ప్రశాంత్, విట్టల్, బాలకృష్ణ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

రాజంపేట జనవరి 8 (ప్రజా జ్యోతి)

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రహదారి భద్రత కార్యచరణ2026 వారోత్సవాల సందర్భంగా గురువారం రాజంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల్లో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మీడియేషన్ వాలంటర్ విట్టం చిన్న సిద్ధిరాములు మాట్లాడుతూ, వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్టు ధరించాలి, రోడ్డు సిగ్నల్స్‌ను పాటించాలని సూచించారు. అలాగే విద్యార్థులు తమ ఇళ్లలో తల్లిదండ్రులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఈశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన పోచారం, కాసుల



బాన్సువాడ ఆర్ సి జనవరి 08 (ప్రజా జ్యోతి)

బాన్సువాడ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద రూ 2 కోట్ల 14 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ శ్రీ కాసుల బాలరాజు ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ బీటీ రోడ్డు పనులలో నాణ్యత పాటించాలని సదర్ కాంట్రాక్టర్కు సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు.



# ఇంటర్ విద్య ప్రభుత్వం చేతుల్లోనా.. కార్పొరేట్ చేతుల్లోనా

జి రమేష్ కుమార్. ఎంఏ,ఎంసిజే.



రామారెడ్డి జనవరి 08 (ప్రజా జ్యోతి)
ఇంటర్మీడియట్ విద్య నేడు గొప్ప వ్యాపారంగా మారింది. పరిస్థితులు మారిపోయాయి. దీని ఫలితంగా విద్యార్థుల శ్రేయస్సుకు సంబంధించి అనేక సమస్యలు తలెత్తాయి. విద్యార్థుల శ్రేయస్సు అధ్వాన్నంగా ఉండటం దారుణం. ఈ మార్పులు విద్యార్థుల శ్రేయస్సును ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ కార్పొరేట్లు భారీ లాభాలు ఆర్జించడానికి ఏకైక మార్గం మర్యాదపూర్వకమైన మరియు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలనే మధ్యతరగతి ఆకాంక్షలే. ఈ మార్పులు కార్పొరేట్లు సగటు జీవితాల్లోకి ప్రవేశించేలా చేశాయి. మధ్యతరగతి కుటుంబాల కలలను అమ్మడం ద్వారా కార్పొరేట్లు లాభాలు ఆర్జించడానికి ఏకైక కారణం విద్య, .విద్యను లాభదాయకమైన వ్యాపారంగా ఉంచడానికి కార్పొరేట్ అనేక ఆలోచనలతో వ్యవహరిస్తోంది. ఇంటర్మీడియట్ విద్యా సంస్థలను తెరవడం అటువంటి దశలలో ఒకటి. మనం చూడగలిగినట్లుగా అనేక సంస్థలు ఉనికిలోకి వచ్చాయి. ఈ సంస్థలు సరైన అనుమతులు లేకుండా పనిచేస్తున్నట్లు నివేదించబడింది. అనేక విజ్ఞప్తులు దాఖలు చేయబడ్డాయి, అయినప్పటికీ జిల్లా అధికారుల నుండి ఎటువంటి స్పందన లేదు. కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్య ఒకప్పుడు ఐచ్ఛికం మాత్రమే, కానీ ఇప్పుడు అది ఒక అవసరంగా మారింది. దీనికి కారణం ప్రభుత్వ ఇంటర్మీడియట్ సంస్థల పట్ల ప్రభుత్వానికి సానుభూతి లేకపోవడం. ఈ అనారోగ్యకరమైన పరిస్థితికి సేవలందిస్తున్న అధికారులు కూడా బాధ్యత వహిస్తారు. ప్రభుత్వాలు మరియు రాజకీయ నాయకులు కూడా బాధ్యత వహిస్తారు. రాష్ట్ర మంత్రులు కార్పొరేట్ సంస్థలతో వేదిక పంచుకోవడం ఇంటర్మీడియట్ విద్య ప్రైవేటీకరణ మరియు వాణిజ్యీకరణ పట్ల వారి వైఖరికి స్పష్టమైన గమనికను పంపుతోంది. ఉచిత మరియు తప్పనిసరి విద్యను అందించే బాధ్యత కలిగిన రాజకీయ నాయకులు, కార్పొరేట్ విద్యా సంస్థలతో వేదికలను పంచుకుంటున్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో వారు ఎంత అంకితభావంతో ఉన్నారో చెప్పడానికి ఇది చాలా ముఖ్యమైనది. అనేక సంఘటనలు ప్రజాక్షేత్రంలో ఇప్పటికీ నిలిచి ఉన్నాయి. ముఖ్యమంత్రి కూడా ఒక కోచింగ్ ఇన్స్టిట్యూట్‌తో వేదికను పంచుకుంటున్నారు. ఇది మన ఇంటర్మీడియట్ విద్య భవిష్యత్తుకు బలమైన ప్రాతినిధ్యం. ప్రభుత్వాలు కార్పొరేట్లకు లొంగిపోయాయని చెప్పడంలో సందేహం లేదు. ఇది మన ఇంటర్మీడియట్ విద్య సమీప భవిష్యత్తులో ఎలా ఉండబోతోందో స్పష్టమైన సంకేతం. ఇంటర్మీడియట్ విద్యలో పనిచేస్తున్న అధికారులు తమ కార్యకలాపాలను విరమించుకున్నారు, ఎందుకంటే ఈ గుర్తింపు లేని సంస్థలు ఇంటర్మీడియట్ విద్య రంగంలోకి దిగజారి ప్రజల ఫిర్యాదులను అణిచివేసేందుకు ఇతర మార్గాలను అన్వేషిస్తున్నారు. ఉదాహరణకు, 'అకాడమీ' అనే పేరుతో ఉన్న ఏదైనా ఇంటర్మీడియట్ సంస్థ శాఖలు సరైన అనుమతులు లేకుండా పనిచేస్తున్నట్లు గుర్తించబడితే, దానిని అధికారి దృష్టికి తీసుకువస్తే, వారు, 'అకాడమీ' అధికార పరిధిలోకి రాదని వారు సమాధానం ఇస్తారు. ఈ విధంగా వారు చర్య తీసుకోవడానికి బదులుగా సంస్థ కార్యకలాపాలను సమర్థిస్తారు. తెలంగాణలో మన ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థ ఇలాగే పనిచేస్తోంది.

ఈ కార్పొరేట్ విద్యా సంస్థలు చాలా బలంగా ఉన్నాయి. వారు డబ్బు సంపాదించడానికి అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారు. విడ్డూరం ఏమిటంటే, ఒక ప్రముఖ క్రికెటర్ అయిన పదవ తరగతి లో చదువును వదులుకున్నాడు. ఇప్పుడు అతను ఓ కోచింగ్ ఇన్స్టిట్యూట్ కి బ్రాండ్ అంబాసిడర్. ఇది జోక్ కాదు. చదువు కంటే క్రీడలపై ఆసక్తి కనబరిచిన వ్యక్తి కోచింగ్ ఇన్స్టిట్యూట్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా మారడం ద్వారా మార్కెటింగ్‌లో వారు ఎంత గొప్ప అని స్పష్టంగా నిర్వచించవచ్చు.

'అకాడమీ' ల ఇంటర్మీడియట్ విద్య పేరుతో అన్ని ఇంటర్మీడియట్ విద్యా నిబంధనలను దాటవేస్తోంది. వెన్నెముక లేని ఇంటర్మీడియట్ విద్యా విభాగం వారికి మద్దతు ఇస్తోంది.ఇది పూర్తిగా దోపిడీ, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వారిని పనిచేయడానికి అనుమతించడం.

సంస్థల జాబితా కొన్నింటిని పేర్కొనడానికి

1. బిగ్ అకాడమీ
2. ఫిజిక్స్ వాలా
3. ఎల్లెన్
4. రెజోనెన్స్
5. అన్ అకాడమి
6. నైన్ ఎడ్యుకేషన్
7. నానో క్లాస్ రూమ్
8. వేదాంత్ ఈ లెర్నింగ్
9. నారాయణ
10. శ్రీ చైతన్య
11. బనాసాల్ క్లాసెస్

వారి పేర్లతో వారు దోపిడీ చేస్తున్నారు.

ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ ప్రసిద్ధ మహాభారత పాత్ర భీష్ముడిలా ప్రవర్తిస్తోంది. పదవ రోజు కోసం వేచి ఉన్న బాణాలపై 'తన మరణం కోసం వేచి ఉన్న భీష్ముడిలా' . అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యను వాణిజ్యీకరణ చేయడం ద్వారా ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను నాశనం చేసే వరకు ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ తన చివరి రోజుల కోసం వేచి ఉంది. ఇంటర్మీడియట్ విద్య సంపన్నులకు ఒక ప్రత్యేక హక్కుగా మారే రోజు వరకు, ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ వేచి ఉంటుంది. ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ, ఇంటర్మీడియట్ విద్యను పేదలకు అందుబాటులో ఉంచకూడదని నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది.వ్యవస్థ ఇలాగే వ్యవహరిస్తే విలాసవంతమైన మరియు విశేష ధనవంతులు ఎంపీసీ, బైపీసీ, విద్యను పొందగలరు. అప్పుడు ధనవంతులు మాత్రమే వైద్య మరియు సాంకేతిక విద్యను పొందగలిగే సమాజాన్ని మనం చూడగలం. మన నాయకులు పౌరులను కేవలం ఓటర్ల అంశంగా చూస్తున్నట్లు కనిపిస్తోంది, రాబోయే ఎన్నికలకు తలల లెక్కింపు తప్ప మరే విలువా లేదు. ఇది వ్యవస్థీకృతం కావాల్సిన సమయం. వెన్నెముక లేని ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ మన పన్నుల డబ్బును వృధా చేస్తూ కార్పొరేట్ల కోసం పనిచేస్తోంది. మన పన్నులు మనకు మంచి సేవ చేయడానికి చెల్లిస్తారు, మనల్ని దోచుకునే వారిని రక్షించడానికి కాదు. ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థ నుండి మన సమాధానాలను పొందాల్సిన సమయం ఆసన్నమైంది. మన గ్రామీణ తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేయాలని మనం డిమాండ్ చేయాలి, ఇప్పుడు కాకపోతే ఎప్పటికీ జరగదు.

# ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 8
బీబీపేట మండల కేంద్రంలో గురువారం మహాత్మ జ్యోతీబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వైద్యఆరోగ్యశాఖ సంచాలకులు వారి ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ విద్య మరియు జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖాధికారి దోమకొండ డాక్టర్ రాంరెడ్డి సూచనల మేరకు స్థానిక బీబీపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిని డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో ప్రత్యేక కంటి పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరంలో విద్యార్థులకు కంటి పరీక్షలు చేయడం జరిగింది.ఈ శిబిరంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ కంటి పరీక్ష నిపుణులు రవీంధర్ మరియు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం సిబ్బంది డాక్టరు మనోజ్, డాక్టర్ సాధన , ఏఎన్ఎం రాధిక , మరియు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శిరీష , ఆరోగ్య కార్యకర్తలు హరిప్రసాద్ ,పుష్ప ,సువర్ణ ,ఆశ కార్యకర్త బలమని పాల్గొన్నారు.ఇట్టి శిబిరంలో పాఠశాల ప్రిన్సిపల్ గోపీచంద్ ,నర్సింగ్ఆఫీసర్ రోజాశ్రీ మరియు సిబ్బంది సహకారంతో నిర్వహించడం జరిగింది.ఇట్టి శిబిరంలో మొత్తం 55 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో కంటి చూపులోపం గల విద్యార్థులను 28 మందినీ గుర్తించి అట్టి విద్యార్థులకు కంటి అద్దాలు కూడా ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది.




# సొంతింటి కల నెరవేరుతున్న వేళ..

కాంగ్రెస్ నాయకులు బొల్లిపల్లి మహేందర్ రెడ్డి



సదాశివనగర్ జనవరి 8 (ప్రజాజ్యోతి)
ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతున్నందుకు లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తం అవుతుందని కాంగ్రెస్ నాయకులు బొల్లిపెల్లి మహేందర్ రెడ్డి అన్నారు. సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా గురువారం లబ్ధిదారులు మంగళి శివలక్ష్మి, రంగ రాజామణి తమ ఇళ్ల వద్ద ముగ్గు పోశారు. సొంతింటి కల నెరవేరుతున్నందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ గృహ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల నర్సింలు, ఉప సర్పంచ్ గంగాధర్, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బావిలో దూకి యువకుడి ఆత్మహత్య



రాజంపేట
జనవరి 8 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల పరిధిలోని పెద్దాయిపల్లి గ్రామంలో గురువారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గాలి నితిన్ యాదవ్ (18), o/శ్రీ రాములు వ్యవసాయ బావిలో శవంగా లభ్యమయ్యాడు. బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి నితిన్ కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అతని కోసం గాలించారు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో అర్ధరాత్రి సమయంలో పెద్దాయిపల్లి గ్రామంలోని గాలి అంజయ్య వ్యవసాయ బావిని పరిశీలించగా నితిన్ శవం లభ్యమైంది. మృతుడి తల్లి గాలి దేవవ్వ పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం, నితిన్ చెడు వ్యసనాలకు అలవాటై ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, మళ్లీ చెడు వ్యసనాలకు వెళ్లవద్దని తాను మందలించడంతో క్షణిక ఆవేశంలో బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ ఘటనపై తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజంపేట ఎస్సై రాజు వెల్లడించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

రాజంపేట జనవరి 8 (ప్రజా జ్యోతి)
కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం శాసనసభ్యుల క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఉప్పల రుక్మమ్మ, గుర్రాల రాజు, పుప్పాల రుక్మమ్మలకు సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పిట్ల శ్రీను, గ్రామ అధ్యక్షులు గుర్రాల రాము, బకోల బాల్రాజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆలోచనలకు సృజనాత్మకత జోడించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 8. (ప్రజాజ్యోతి)**

53వ జాతీయ బాల వైజ్ఞాని ప్రదర్శనలో భాగంగా గురువారం కామారెడ్డి లో జరిగిన రెండవ రోజు సైన్స్ ఫెయిర్ కామారెడ్డి ప్రాంత విద్యార్థులలో నూతన పోకడల పట్ల ఆసక్తిని మరియు ఆవిష్కరణల ఆవశ్యకతను తెలియజేసింది

కామారెడ్డి పరిసర ప్రాంతాలలోని సుమారు 8,000 మంది విద్యార్థులు నేడు ప్రదర్శనను తిలికించి రాష్ట్రవ్యాప్తంగా వచ్చినటువంటి ఎనిమిది వందల ఎనభై ప్రదర్శనలను పరిశీలనాత్మకంగా పరిశీలించి కొత్త ఆలోచనలను తెలుసుకోవడమే కాకుండా తాము కొత్త ఆలోచనలను ఏ విధంగా చేసుకోవచ్చు స్ఫూర్తి పొందడం జరిగింది. ఈనాటి కార్యక్రమానికి కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి విచ్చేసి ప్రదర్శనలను తిలకించడమే కాకుండా వ్యక్తిగతంగా ఒక్కొక్క విద్యార్థిని ప్రదర్శన పట్ల అవగాహనను పరిశీలిస్తూ ఆ ప్రదర్శనకు ఆలోచనను ఏ విధంగా పొందారో చర్చించడం జరిగింది

విద్యార్థులను ఉద్దేశించి శాసనసభ్యులు మాట్లాడుతూ అవసరం ఆలోచనను రేకెతిస్తుందని కాబట్టి విద్యార్థులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను గమనిస్తూ తామ ఎదుర్కొంటున్నటువంటి సమస్యలకు పరిష్కారాన్ని ఆలోచించే దిశగా నిరంతరం కృషి సల్పాలని స్ఫూర్తినింపారు అంతేకాక ముఖ్యంగా వ్యవసాయానికి మరియు ప్లాస్టిక్ వ్యతిరేకతకు అలాగే రాబోవు తరాల సస్యశ్యామలత్వానికి అవసరమైన ఆవిష్కరణలను చేయవలసిన గురుతర బాధ్యత భావి భారత సమాజంగా నేటి విద్యార్థుల పైననే ఉన్నదని ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థ పని చేయాలని సూచించారు నేటి కార్యక్రమానికి దేశ్పాండే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇండియా నుండి మొట్టమొదటగా అమెరికా వెళ్లి ఇంటర్ ప్రిన్యూర్ నో చేపట్టడమే కాకుండా ఎంతోమంది నూతన స్టార్ట్ అప్పులకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నటువంటి కల్నల్ నేటివ్ ప్రదర్శనను



సందర్శించి విద్యార్థులను ఉత్తేజపరిచి ఆవిష్కరణల ఆవశ్యకతను దానిని సమాజానికి ఏ విధంగా పరిచయం చేయగలము తెలియజేసినారు అలాగే ఆగస్టు ఫౌండేషన్ ద్వారా పలు కార్యక్రమాలను చేపడుతున్నట్టు ఆగస్త్యా ఫౌండేషన్ ప్రతినిధి రాజిరెడ్డి విద్యార్థులకు వివరించి వారిలో నూతన ఉత్తేజాన్ని నింపడం జరిగింది విద్యార్థులు పాఠ్యాంశ కార్యక్రమాల ప్రదర్శనలే కాకుండా సుమారు 25 పాఠశాలల నుండి నమోదైనటువంటి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోవడమే కాక ఆలోచన రేకెత్తే విధంగా అంగరంగ వైభవంగా రెండవ రోజు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు కొనసాగినవి ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా విచ్చేసినటువంటి గైడ్ ఉపాధ్యాయులు జడ్జిమెంట్ కొరకు విచ్చేసిన జ్యూరీ మెంబర్లు విజయవంతంగా జరిపినారని జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాములు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపినారు.

# అక్రమ సంబంధంతో భర్త హత్య

## భార్యతో పాటు సహనిందితుడికి జీవిత ఖైదు



**రాజంపేట జనవరి 8 (ప్రజా జ్యోతి)**

అక్రమ సంబంధం నేపథ్యంలో భర్తను హత్య చేయించిన భార్యతో పాటు ఆమెకు సహకరించిన నిందితుడికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ గౌరవ జిల్లా న్యాయస్థానం తీర్పు వెలువరించింది. రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజంపేట గ్రామానికి చెందిన గంగు లింగం (42) హత్య కేసులో నిందితులు శంకరిగారి గోవింద్ (ఏ-1), లిగంగు లావణ్య (ఏ-2)లిలను దోషులుగా నిర్ధారిస్తూ జిల్లా న్యాయమూర్తి సీహెచ్.వీఆర్. వరప్రసాద్ గురువారం శిక్ష విధించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..2023 ఏప్రిల్ 21న గంగు లింగం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. మరుసటి రోజు అతడి భార్య గంగు లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనంతరం ఏప్రిల్ 23న సిద్ధులగుట్ట ప్రాంతంలో లింగం మృతదేహం రక్తపు గాయాలతో లభ్యమైంది. దర్యాప్తులో లావణ్యకు అదే గ్రామానికి చెందిన గోవింద్‌తో అక్రమ సంబంధం ఉన్నట్టు వెలుగులోకి వచ్చింది. భర్తతో తరచూ గొడవలు జరుగుతుండటంతో, లావణ్య అతడిని హత్య చేయాలనే కుట్రను గోవింద్‌తో కలిసి రూపొందించింది. ప్లాన్ ప్రకారం గోవింద్ లింగాన్ని మద్యం మత్తులోకి నెట్టించి, సిద్ధులగుట్ట ప్రాంతానికి తీసుకెళ్లి లావణ్యతో కలిసి కత్తితో గొంతు కోసి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో పక్కా ఆధారాలు, సాక్ష్యల ఆధారంగా నిందితులపై అభియోగ పత్రం దాఖలు చేయగా, కోర్టు దోషులుగా



నిర్ధారించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర (ఐపీఎస్) మాట్లాడుతూ..నేరం చేసిన వారు శిక్ష నుండి తప్పించుకోలేరని, కఠిన శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు. కేసు రుజువుకు కృషి చేసిన పోలీస్ అధికారులు, ప్రాసిక్యూషన్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కేసులో ప్రభుత్వ తరపున పీపీ టి. రాజగోపాల్ గౌడ్ వాదనలు వినిపించగా, అప్పటి బిక్కనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, ఎస్సై రాజు, ప్రస్తుత సీఐ సంతోష్ కుమార్, ఎస్సై రాజు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ రామేశ్వర్ రెడ్డి, సీడీవోలు ప్రమోద్ రెడ్డి, సాయిలు తదితరులు కీలక పాత్ర పోషించారు.

# బీసీలకు బడ్జెట్ న్యాయం చేయాలి

## మాచారెడ్డిలో టీఆర్‌పీ ఘాటైన డిమాండ్

**మాచారెడ్డి జనవరి 8.(ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో బీసీ వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని తక్షణమే సరిదిద్దాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. బీసీ వర్గాల అభివృద్ధికి చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాచారెడ్డి మండల ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.పార్టీ వ్యవస్థాపకుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్కల సంతోషి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు వారి జనాభా నిష్పత్తికి తగ్గ నిధులు కేటాయించకపోవడం వల్ల కోట్లాది మంది బీసీలు అభివృద్ధికి దూరమవుతున్నారని తీవ్రంగా విమర్శించారు.

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బీసీ సబ్ ప్లాన్‌పై స్పష్టమైన చట్టాన్ని తీసుకురావాలని, లేకపోతే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉద్ధృతం చేస్తామని టీఆర్‌పీ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాలభైరవ స్వామి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**రామారెడ్డి జనవరి 08 (ప్రజా జ్యోతి)**



రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి- రామారెడ్డి లో వెలసిన దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం యొక్క నూతన ఆలయ అభివృద్ధి కమిటీ ప్రమాణస్వీకారం ఈనెల 10వ తేదీ శనివారం రోజున ఉదయం10:58 గంటలకు కె. మదన్ మోహన్ రావు ఎల్లారెడ్డి శాసనసభ్యులు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించబడును కనుక ఈసన్నపల్లి - రామారెడ్డి గ్రామ ప్రజలు పెద్దలు భక్తులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కార్యనిర్వహణ అధికారి బి ప్రభు రామచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్,ఆలయ అర్చకులు సిబ్బంది.ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

# గర్గుల్ గ్రామంలో నూతన పాలకవర్గం ను సన్మానించిన గర్గుల్ గ్రామ సంఘాల సభ్యులు



**కామారెడ్డి రూరల్ జనవరి 8 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులను గ్రామ సర్పంచి ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను గ్రామ సంఘాల సభ్యులు సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల అధ్యక్షులు మరియు సిసి గంగారెడ్డి మరియు గ్రామ సంఘాల వివో ఏలు హరిత రూప సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# నర్సింగ్ రావుపల్లిలో అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చ

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 8**

నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అంజలిదేవి అధ్యక్షతనలో గ్రామ సభ సమావేశం ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయగా, గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పురోగతి, ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన రహదారుల మరమ్మతులు, తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులు, వీధి దీపాల నిర్వహణతో పాటు ఇతర మౌలిక సదుపాయాలపై గ్రామస్తులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అలాగే అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామస్తులు లేవనెత్తిన సమస్యలను శ్రద్ధగా విన్న సర్పంచ్ అంజలిదేవి మాట్లాడుతూ, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ గ్రామ ప్రగతికి సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ గ్రామ సభ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఉప సర్పంచ్ మల్లయ్య, గ్రామ వివిధ హోదాల వారు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నిజాంసాగర్ లో ఫిషరీస్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుందాం

జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు





నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 8

నిజాంసాగర్ మండలం పెద్ద ఆరేపల్లి గ్రామంలోని రిజర్వాయర్ వద్ద మత్స్యకారుల సంక్షమాన్ని లక్ష్యంగా చేసుకుని 100 శాతం సబ్సిడీపై ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ, మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. చేపల పెంపకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడంతో పాటు మత్స్యకారుల ఆదాయం గణనీయంగా పెరిగేలా ప్రభుత్వం అనేక సంక్షమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా 100 శాతం సబ్సిడీపై ఉచితంగా చేప పిల్లలను అందించడం మత్స్యకారులకు పెద్ద ఊరటగా మారిందన్నారు. మత్స్యకారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్య, శిక్షణ రంగాల్లో మరింత అభివృద్ధి అవసరమని పేర్కొన్న ఎమ్మెల్యే, రానున్న రోజుల్లో ఫిషరీస్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే దిశగా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపల పెంపకం యూనిట్లను ఏర్పాటు చేసి, నియంత్రిత వాతావరణంలో చేపలను పెంచి వాణిజ్య అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి చేసే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. నిజాంసాగర్ రిజర్వాయర్‌లో ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 48.18 లక్షల చేప పిల్లలను విడుదల చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. దీని ద్వారా రానున్న కాలంలో మత్స్యకారులకు మంచి దిగుబడి లభించి ఆర్థికంగా లాభదాయకంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ~ావీజ చైర్మన్ మనోజ్ కుమార్, మత్స్యశాఖ అధికారులు, స్థానిక మండల నాయకులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





నాగిరెడ్డిపేట్, జనవరి–8(ప్రజా జ్యోతి)

వార్షిక తనిఖీలలో భాగంగా నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఐపిఎస్ సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, సిబ్బంది అందరితో మాట్లాడడం జరిగింది. సిబ్బంది అన్ని విషయాల గురించి తెలియజేశారు. అనంతరం పోలీస్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను ఎస్సై భార్గవ్ ని అడిగి తెలుసుకున్నారు. బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి బాధితులకు తగ న్యాయం చేయాలని సూచించారు. ప్రతి కదలికపై నిఘా పెట్టాలని, నేరాల అదుపుకు పటిష్టమైన గస్తీ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా సిబ్బందిని కేటాయించి బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. కేసుల నమోదు, రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు చేసి ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉంచాలని సూచించారు. దేవాలయాలు, ప్రార్థన స్థలాలు, బ్యాంకుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసి, మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. డయల్ 100 కాల్స్‌కి వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని, ప్రతి సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.

ఎన్ హెచ్ 765 డి నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి నివారణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ఆదేశించారు.

విలేజ్ పోలీసింగ్ ఆఫీసర్లు తమ గ్రామాలను తరచూ సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు కలిగి నేరాల నివారణకు చురుగ్గా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విధుల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.

అలాగే సైబర్ నేరాలను అరికట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు సైబర్ సేఫ్టీపై సూచనలు ఇవ్వాలని, ప్రత్యేకంగా యువతలో సైబర్ అవగాహన పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ రావు, నాగిరెడ్డిపేట ఎస్‌హెచ్‌ఓ భార్గవ్, సిబ్బంది పాల్గొన్నారు.

## విహారయాత్రకు వెళ్లిన డిగ్రీ కామర్స్ విద్యార్థులు

ఎల్లారెడ్డి, జనవరి– 8 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో బీకాం థర్డ్ ఇయర్ విద్యార్థులను విజ్ఞాన విహారయాత్రకు తీసుకువెళ్లడం జరిగింది. హైదరాబాదులోని జీడిమెట్లలో గల వివిధ పరిశ్రమలను సందర్శించి అక్కడ వస్తువుల ఉత్పత్తి, వాటి పెట్టుబడులు వాటి లాభాల ఖర్చుల వివరాల గురించి అడిగి తెలుసుకొన్నారు. అంతేగాకుండా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్ర కార్యాలయాన్ని , విహారయాత్రలో భాగంగా చార్మినార్, బిర్లా మందిర్ మొదలైనటువంటి ప్రదేశాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి శివకుమార్, డాక్టర్ గంగారెడ్డి , కీర్తిస్వప్న విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



## మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 8

బీబీపేట మండల కేంద్రానికి చెందిన ఉషికల శేఖర్ 50సం. మద్యానికి బానిసై జీవితం పై విరక్తి చెంది తన ఇంటిలోనే ఉరి వేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే మృతుడి భార్య లలిత మరియు కుటుంబ సభ్యులు అందరూ కలిసి జనవరి 2 వ తేదీన సిద్దిపేటకు వెళ్లి తిరిగి గురువారం రోజున ఉదయం వచ్చేసరికి ఇంట్లోనే తన భర్త ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి ఉన్నాడు అని తెలుసుకొని వెంటనే పోలీసులకు లలిత ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే సంఘటన స్థలం కు ఎస్ఐ కొండా విజయ్ తన సిబ్బందితో వచ్చి పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా దవాఖానకు పంపించి కేసు నమోదు చేయడం జరిగింది. మృతుడి శేఖర్ కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ప్రజల పక్షం 'ప్రజా జ్యోతి' నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



మాచారెడ్డి జనవరి 8.(ప్రజా జ్యోతి)

మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండా గ్రామపంచాయతీ పాలకవర్గం గురువారం ప్రజాజ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన సర్పంచ్ రావుల వినోద ప్రభాకర్, ఉప సర్పంచ్ లాకావత్ బిక్షపతి మాట్లాడుతూప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తూ, ప్రజలకుఉపాలకులకు మధ్య వారధిగా నిలుస్తున్న పత్రికే 'ప్రజా జ్యోతి' అని పేర్కొన్నారు. ప్రజల పక్షన నిలబడి సమస్యలను ప్రతిబింబించే వార్తా కథనాలను ప్రచురిస్తున్న ప్రజాజ్యోతి యాజమాన్యాన్ని అభినందించారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజల గొంతుకగా పనిచేస్తున్న పత్రికలకు ప్రజాప్రతినిధులుగా ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావుల ప్రభాకర్, శ్రీధర్ రావు, శ్రీనివాస చారి, అలీ ఖాన్, రాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు మహా ధర్నా

గాంధారి, జనవరి 8 (ప్రజాజ్యోతి)

రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు ఎల్లారెడ్డి మండల కేంద్రంలో మహా ధర్నా నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరగనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ గాంధారి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. తక్షణమే సన్న వడ్లకు బోనస్ చెల్లించాలని, రైతు బంధు నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, రైతుల వ్యవసాయ రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పోరాటాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.



## సద్గురు నరేంద్రాచార్య మహారాజ్ సంస్థాన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



పెద్ద కొడప్‌గల్, జనవరి 08 (ప్రజా జ్యోతి)

సద్గురు నరేంద్రాచార్య మహారాజ్ సంస్థాన్ ఆధ్వర్యంలో పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో మానవతా సేవలలో భాగంగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక యువతతో పాటు వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సంస్థాన్ ప్రతినిధులు మాట్లాడుతూ, రక్తదానం మహాదానం అని, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే అత్యంత కీలక సేవ అని తెలిపారు. సమాజంలో ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు, ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో నిపుణులైన వైద్యుల బృందం రక్తదాతల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అన్ని భద్రతా చర్యలతో రక్త సేకరణ చేపట్టింది. రక్తదానం చేసిన ప్రతి దాతకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సద్గురు నరేంద్రాచార్య మహారాజ్ సంస్థాన్ సభ్యులు, సర్పంచ్ బస్వరాజు దేశాయ్, నాయకులు మహేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, మైనార్టీ యూత్ అధ్యక్షుడు అఫ్రోజ్, సుధాకర్ సెట్, ప్రణయ్ రెడ్డి,నాగరాజు, స్వచ్ఛంద సేవకులు, వైద్య సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు చురుకుగా పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.



## ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



కామారెడ్డి ప్రతినిధి జనవరి 8. (ప్రజాజ్యోతి)

స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ కామారెడ్డి నూతన సంవత్సరం 2026 దైనందిని, క్యాలండర్ వెంకటరమణ రెడ్డి, ఎమ్మెల్యే కామారెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గది లో ఉంటది కనుక ప్రభుత్వ పాఠశాల లో చదివేటి పిల్లలకు నాణ్యమైన విద్య అందించి జిల్లా ను ప్రస్తుత ఎస్ ఎస్ సి పరీక్ష లలో మొదటి స్థానం లో ఉంచాలని కోరారు.

క్యాలండర్ లను స్పాన్సరెడ్ చేసిన ప్రతాప్ కుమార్, నవతా డెంటల్ హాస్పిటల్ కు ఎస్ టి యు టి ఎస్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో కుంట రాములు, ఎస్ టి యు టి ఎస్ అధ్యక్షులు, పంపరి ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి, కలిముద్దీన్, పందిరి రాజేష్, రాజేందర్, నాజీయా మస్రత్ , రాధ, రిజ్వానా, రఫట్ సుల్తానా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు సేవా గుణం అలవర్చుకోవాలి

### అడవిలింగల్ గ్రామంలో ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

ఎల్లారెడ్డి, జనవరి -8 (ప్రజా జ్యోతి)

విద్యార్థులు సేవాగుణం అలవర్చుకోవాలని ఎల్లారెడ్డి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మనారాయణ అన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని అడవిలింగాల గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ యూనిట్-1 గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మనారాయణ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనేలా చేసి దేశభక్తిని, సేవా గుణాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల కర్తవ్యాలను గుర్తు చేస్తూ విద్యను అభ్యసించడమే కాకుండా సామాజిక సేవ ద్వారా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నదే లక్ష్యం అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, జాతీయ సమైక్య త, లౌకిక, సామ్యవాద భావాలు, ప్రతీ ఒక్కరిలో పెంపొందింపజేయాలని అన్నారు. సమాజంపై అవగాహన ఏర్పరచుకోవడం, సమస్యలకు పరిష్కార మార్గాలు వెతకడం, వాటి నివారణకు కృషి చేయడం పౌరుని బాధ్యతలు పెంపొందించడంలోను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంగలి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ గ్రామాల్లో చక్కగా పరిశుభ్రం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం సమాజంలో ఎంతో దోహదపడుతుందని అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇంచార్జ్ చంద్రకాంత్, డాక్టర్ శంకరయ్య,ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.




### కామారెడ్డి శాసనసభ్యులను మర్యాద పూర్వకంగా. కలిసిన మద్దికుంట గ్రామ సర్పంచ్ మనీషా రామస్వామి.



రామారెడ్డి జనవరి 8 ప్రజా జ్యోతి

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామ సర్పంచ్ తాండ్ర మనీషా రామస్వామి కామారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులను మర్యాద పూర్వకంగా కలిశారు. సర్పంచ్ మనీషా రామ స్వామి. మాట్లాడుతు గ్రామ అభివృద్ధికి తొడ్పాటుకు కృషి చేయాలనీ వచ్చేది మహా శివారాత్రి పండుగ ఉన్నది భక్తులు వేల సంఖ్యలో వస్తారు. కావున ఇస్సన్న పల్లి. మద్దికుంట గ్రామ ల లింక్ రోడ్డు పూర్తి చేయాలనీ. మరియు మత్రి ఎక్స్ రోడ్డు నుండి. గ్రామం లో నీ శివాలయం కు భక్తులు వస్తారు పండగ వరకు. పూర్తి చేయాలనీ ఎమ్మెల్యే కి విజ్ఞప్తికి చేశారు. ఈ సమస్య ను త్వరలో రెండు రోడ్లు పూర్తి చేస్తాను అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అని సర్పంచ్ మనీషా రామస్వామి తెలిపారు.

## ఇస్రోజీవాడి లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్

### పేద మహిళల ముఖాల్లో చిరునవ్వులు

కామారెడ్డి రూరల్ జనవరి 8 ప్రజా జ్యోతి

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీకి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ పేద మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షమ పథకాలు వారి జీవితాల్లో భరోసా కల్పిస్తున్నామని తెలిపారు కుటుంబానికి ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా గ్రామ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధం స్వామి వార్డు సభ్యులు షేక్ అజిత్ మోహన్ రావు సంతోష్ లక్ష్మ బాలమణి సావిత్రి నవీన్ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు గ్రామ సంఘానికి చెందిన వివోఏలు శివకుమార్ భాగ్య కవితలు కార్యదర్శి దేవునిపల్లి రాజా నరసవ్వ కోశాధికారి సావిత్రి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు పెద్ద సంఖ్యలో గ్రామ మహిళలు గ్రామ ప్రజలు హాజరై చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రశంసించారు గ్రామంలో ఇలాంటి సంక్షమ కార్యక్రమాలు కొనసాగుతుండడంతో ప్రజల్లో ఆనందం వెలివేరిసింది ప్రభుత్వ సంక్షమ పథకాలు అర్హుల వరకు చేరుతున్నాయి అనడానికి ఇదే నిదర్శనం అని గ్రామ పెద్దలు తెలిపారు



## ఉరి వేసుకొని వ్యక్తి మృతి

రామారెడ్డి జనవరి 08 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండలం ఉప్పల్వా యి గ్రామంలో కుటుంబ కలహాలతో కుమ్మరి రాములు (50) వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్నాడు. ఎస్ఐ.రాజశేఖర్ కథనం మేరకు వివరాలు గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో దూలానికి నైలాన్ తాడుతో ఉరివేసుకుని ప్రాణాలు కోల్పోయాడు,స్థానికులు శవాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ రాజశేఖర్‌లు పరిస్థితులు పరిశీ లించి వివరాలు సేకరించారు. శవాన్ని కామారెడ్డి ఆరోగ్యకేంద్రానికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నాము అన్నారు.



### చేద్మల్ తండాను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

గాంధారి, జనవరి 8 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలోని చేద్మల్ తండాలో ఉన్న జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.విద్య గురువారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల్లో మానసిక సమస్యలు తలెత్తడానికి గల కారణాలను ఆమె పరిశీలించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మానసిక సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ వైద్య పరీక్షలు నిర్వహించారు. సమస్యలు ఉన్న విద్యార్థులకు కౌన్సిలింగ్ అందించి అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డివై.డీఎం అండ్ హెచ్‌వో డా.నర్సింగ్, డా.రోహిత్, మెడికల్ ఆఫీసర్ డా.సాయికుమార్, సోషల్ వర్కర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు వైపు దృష్టిసారించాలి

## –తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**నాగిరెడ్డిపేట,జనవరి08(ప్రజాజ్యోతి);**
రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో నమూల మార్పుల రావాలని ప్రస్తుత కాలంలో రైతులు ఎక్కువగా వరి పంటనే సాగు చేస్తున్నారని, వరి పంటకు బదులుగా ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టి సారించాలని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి సూచించారు.మండలంలోని మాల్తుమ్మెద విత్తనక్షత్రాన్ని గురువారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా విత్తనక్షత్రంలోని భూముల వివరాలను ఏడిఏ ఇంద్రసేన్ కు ఆయన తెలుసుకున్నారు. ప్రస్తుతం రైతులు ఎక్కువగా వరి పంటనే సాగు చేస్తున్నారని, ప్రత్యామ్నాయ పంటలు సాగు వైపు దృష్టిసారించాలన్నారు. విత్తనం క్షత్రానికి సంబంధించిన భూములు కబ్జాకు గురవుతున్నాయని తన దృష్టికి వచ్చిందని, క్షత్రానికి సంబంధించిన గుంట భూమి కూడా కబ్జా కాకుండా చూస్తానని ఆయన చెప్పారు.

**విత్తన క్షత్రానికి పూర్వ వైభవం తెస్తాం**
మల్తుమ్మెధ విత్తన క్షత్రానికి పూర్వ వైభవం తీసుకు వస్తామని కమీషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి తెలిపారు.ఈ ఈ క్షత్రానికి సంబంధించిన భూములు



అన్యాక్రాంతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. విత్తనక్షత్రంలో సుమారు 800 ఎకరాలు వ్యవసాయానికి అనుకూలంగా ఉందని ఈ భూములలో జనుము పంట పంట పండించి విత్తనాలు తయారు చేసి రైతులకు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రాములునాయక్,డీఏవో మోహన్ రెడ్డి,ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి,డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వర్,ఏవో సాయికిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# భీంగల్ రూట్‌లో బస్సుల కొరత

## ప్రయాణికుల అవస్థలు తీవ్రం

**నిజామాబాద్ రూరల్: జనవరి, 8 (ప్రజా జ్యోతి)**
కామారెడ్డి నుంచి భీంగల్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సుల సంఖ్య తగ్గిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఒక్క బస్సు కూడా లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు గంటల తరబడి బస్టాండ్లలో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అత్యవసర పనుల కోసం వెళ్లే వారు సైతం ప్రైవేటు వాహనాలపై ఆధారపడాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ అంశంపై గురువారం నిజామాబాద్ రూరల్ ప్రజా జ్యోతి కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్‌ను వివరణ కోరగా, 12 నుంచి 4 గంటల మధ్య బస్సులు లేని విషయం వాస్తవమేనని అంగీకరించారు. ఈ గ్యాప్‌ను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని, పరిస్థితిని పరిశీలిస్తామని ఆయన తెలిపారు. అయితే ప్రయాణికులు మాత్రం ఇది కొత్త సమస్య కాదని, కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అంటున్నారు.గతంలో ఈ సమయాల్లో కామారెడ్డి డిపో నుంచి భీంగల్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు నడిచేవని, వాటిలో రెండు ట్రిప్పులను ఇటీవల క్యాన్సిల్ చేయడంతో నాలుగు గంటల పెద్ద గ్యాప్ ఏర్పడిందని ప్రయాణికులు వివరించారు. దీంతో రామారెడ్డి, రెడ్డిపేట్, అన్నారం చౌరస్తా, కొండాపూర్, తూంపల్లి, గద్యోల్, రామడ్గు, హుస్సేన్‌నగర్, సిరికొండ, న్యావనంది, చిన్నవాల్గోట్ చౌరస్తా, నర్సింగ్‌పల్లి, ముచ్కూర్, బెజ్జోరం మీదుగా భీంగల్ వరకు ప్రయాణించే వందలాది మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సిరికొండ మండలం గడ్కోల్ గ్రామానికి చెందిన దడిగె శ్రీనివాస్ ప్రతిరోజూ తన పని నిమిత్తం కామారెడ్డికి వెళ్తుంటారు. బస్సుల సమయాలు మారడంతో తరచూ బస్సులు దొరకక ఇబ్బంది పడుతున్నానని ఆయన తెలిపారు. ఈ విషయమై 5/1/2026న కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు




వినతిపత్రం అందించి, గతంలో మాదిరిగా బస్సులను యథవిధిగా నడపాలని కోరినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల మాటల్లో, ఈ రూట్‌లో గతంలో రోజుకు నాలుగు ఎక్స్‌ప్రెస్ ట్రిప్పులు నడిచేవి. ప్రస్తుతం వాటిని రెండు ట్రిప్పులకే పరిమితం చేయడంతో ప్రయాణికులపై భారం పడుతోంది. అంతేకాకుండా, ఈ నాలుగు ట్రిప్పుల ద్వారా రోజుకు సుమారు రూ.40 వేల వరకు ఆదాయం వచ్చేదని తెలిసిన వారు చెబుతున్నారు. ఆదాయం ఉన్న రూట్‌లోనే బస్సులను తగ్గించడం అన్యాయమని, ఇది ప్రభుత్వానికి నష్టం, ప్రజలకు శిక్ష విధించినట్లేనని గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు.కొండాపూర్, తూంపల్లి, గడ్కోల్ తదితర గ్రామాల ప్రజలు, ఇప్పటికైనా అధికారులు స్పందించి కామారెడ్డిఉభీంగల్ రూట్‌లో ఎక్స్‌ప్రెస్ సహా సాధారణ బస్సులను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. సమయపాలనతో బస్సులు నడపకపోతే రాస్తారోకో వంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని ప్రయాణికుల సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

## కమ్మర్‌పల్లి మండల సర్పంచులకు సన్మానం

**కమ్మర్ పల్లి జనవరి 8 ప్రజా జ్యోతి.**
కమ్మర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల కేంద్రంలో ఉన్న అన్ని గ్రామాల సర్పంచులకు గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో రాజా శ్రీనివాస్,తహసీల్దార్ ప్రసాద,ఎంపీవో సదాశివ్, ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో, రాజా శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సర్పంచులకు చిన్నపాటి సూచనలు తెలియజేశారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయాలని,గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు,నర్సరీ, వివో భవనాల,ఇందిరమ్మ ఇండ్ల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు సూచించారు.
గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మరింత పురోగతి సాధ్యమవుతుందని వారు తెలిపారు.అనంతరం సర్పంచులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు,ఐకేపీ సీసీ నవీన్, భాగ్య, అడ్డెలి రవి, అలేఖ్య, కార్యదర్శి లు కార్యాలయసిబ్బంది సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు జెడ్పిహెచ్ఎస్ తొర్లికొండ విద్యార్థి దేశెట్టి మురళి ఎంపిక



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 8**
నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలంలోఈనెల 9 నుండి 12 వరకు సన్మరన్ యూనివర్సిటీ పటోడా, హర్యానా రాష్ట్రంలో జరగనున్న 38వ జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థి దేశెట్టి మురళి ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు జక్రాన్ పల్లి మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్,తొర్లికొండ గ్రామ సర్పంచ్ పద్మ నాగరాజ్, ఉప సర్పంచ్ తెడ్డు మహిపాల్, ఏఏపీసీ సింగారం గంగా జమున, గ్రామ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి చిక్కాల భూమేశ్వర్, ఆలయ కమిటీ చైర్మన్ బొజ్జ సంజీవ్ మరియు ఉపాధ్యాయ బృందం జాతీయ పోటీలకు ఎంపికైన దేశెట్టి మురళిని ఘనంగా సన్మానించారు.

## జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు




ఈనెల 09 నుండి 12 వరకు సన్మరన్ యూనివర్సిటీ పటోడా, హర్యానా రాష్ట్రంలో జరగనున్న 38వ జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు బాలికల విభాగంలో
బి నిషిత (సాంఘిక సంక్షమ పాఠశాల సుద్దపల్లి),
డి లికిత (సాంఘిక సంక్షమ పాఠశాల సుద్దపల్లి),
డి కీర్తన (సాంఘిక సంక్షమ పాఠశాల సుద్దపల్లి),
జి వర్షిని (సాంఘిక సంక్షమ పాఠశాల సుద్దపల్లి)
ఆర్ సౌజన్య (సాంఘిక సంక్షమ పాఠశాల ఆర్మూర్).
బాలుర విభాగంలో పి నివాస్ (సాంఘిక సంక్షమ పాఠశా బోధన్),
డి మురళి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ),
బి ప్రణీత్ కుమార్ (సాంఘిక సంక్షమ పాఠశాల ఉప్పల్వాయి),
జి రేవంత్ (సాంఘిక సంక్షమ పాఠశాల వేల్పూర్).
ఎంపికైనాట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల మెదక్ జిల్లా మనోహరాబాద్ లో జరిగిన రాష్ట్ర పోటీలలో బాల బాలికల విభాగంలో ఛాంపియన్ గా నిలిచి జాతీయ పోటీలకు ఎక్కువమంది క్రీడాకారులు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర బాల బాలికల జట్లను జాతీయ పోటీలలో ప్రథమ స్థానం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి చిప్ప నవీన్, జిల్లా కోచ్ నరేష్ పాల్గొన్నారు.

## పోలీస్ఉమీడియా మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

నిజామాబాద్ రూరల్: జనవరి, 8 (ప్రజా జ్యోతి) పోలీస్ శాఖ మరియు మీడియా ప్రతినిధుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను శుక్రవారం, జనవరి 9, 2026న ఉదయం 10 గంటలకు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోలీస్ఉమీడియా మధ్య సౌహార్దం, పరస్పర అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ఈ ఫ్రెండ్లీ మ్యాచ్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ క్రికెట్ మ్యాచ్ అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున జిల్లా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై ఈ స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొని, అనంతరం భోజన కార్యక్రమంలో పాల్గొనాలని పోలీస్ శాఖ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తోంది.క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొనదలచిన మీడియా ప్రతినిధులు పేర్ల నమోదు కోసం పంచారెడ్డి శ్రీకాంత్, వాగ్మారే శుభాష్, రాజ్ కుమార్, రాజులను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

# సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

**అప్పుల తెలంగాణ నుంచి సంక్షమ తెలంగాణ దిశగా అడుగులు**
**పేదల ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం**
**కళ్యాణలక్ష్మిఉషాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**
**రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి**





**నిజామాబాద్ రూరల్, జనవరి 8 ( ప్రజా జ్యోతి)**

పేదల సంక్షమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి స్పష్టం చేశారు. నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ వద్ద ఉన్న నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన కళ్యాణలక్ష్మిఉషాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగు మండలాలు జక్రాన్ పల్లి మోపాల్ డిచ్పల్లి రూరల్ మండలాలకు చెందిన 214 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా పేదలు, బడుగు, బలహీన వర్గాలకు మేలు చేసే అనేక సంక్షమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గత పాలకులు అప్పుల పాలై రాష్ట్రాన్ని దివాళా తీసే పరిస్థితికి తీసుకెళ్లారని విమర్శించారు. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ ప్రజలకు సంక్షమ ఫలాలు అందిస్తున్నదని తెలిపారు.వృద్ధులకు త్వరలోనే పెన్షన్లు అందజేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, రైతు భీమా, రైతు భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఇందిరామహిళా శక్తి పథకం కింద డ్రైవర్ కమ్ ఓనర్ (డ్రాక్రా) గ్రూపులు సిండికేట్‌గా ఏర్పడి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిస్తే నెలకు సుమారు రూ.70 వేల వరకు ఆదాయం వచ్చే అవకాశముందని వివరించారు. రైతును రాజును చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతులకు ఉచిత కరెంట్‌తో పాటు రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలను నిరంతరం కొనసాగిస్తోందన్నారు.హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో ప్రజలకు ఇలాంటి సంక్షమ పథకాలు లేవని ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల సమయంలో రాముడి పేరును ముందుకు తెచ్చి ఓట్లు అడగడం తగదని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ పార్టీలో ఆస్తుల పంచాయతీ నడుస్తోందని, కుటుంబ విభేదాలు బహిర్గతం కావడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. శాసనమండలిలో ఎమ్మెల్సీ కవిత కన్నీరు పెట్టుకోవడం కూడా ఆస్తి వివాదాలకే సంకేతమని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఆర్ (స్వయం ప్రతిపత్తి) కళాశాల డిగ్రీ ఫలితాల విడుదల

**నిజామాబాద్ రూరల్: జనవరి, 8 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలైన ఎస్ఎస్ఆర్ (స్వయం ప్రతిపత్తి) కళాశాల డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలను తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ఆచార్య టి. యాదగిరి రావు గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి కూడా పాల్గొన్నారు. వైస్ ఛాన్సర్ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ఫలితాలను అధికారికంగా ఆవిష్కరించారు.డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో మొత్తం ఉత్తీర్ణత శాతం 40.59గా నమోదైంది. ఇందులో బాలికల ఉత్తీర్ణత శాతం 57.14గా ఉండగా, బాలుర ఉత్తీర్ణత శాతం 30.27గా నమోదైంది. బాలికలు మెరుగైన ఫలితాలు సాధించడం అభినందనీయమని వర్సిటీ అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ ఆచార్య టి. యాదగిరి రావు మాట్లాడుతూ, ఎస్ఎస్ఆర్ కళాశాల విద్యార్థులపై చూపుతున్న శ్రద్ధ, నాణ్యమైన బోధనను అభినందించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా కళాశాల సిబ్బంది నిరంతరం కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు కూడా క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షంచారు.రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి మాట్లాడుతూ, ఎస్ఎస్ఆర్ కళాశాల సిబ్బంది విద్యార్థులపై చూపుతున్న క్రమశిక్షణ, పర్యవేక్షణను కొనసాగిస్తూ వారి భవిష్యత్తును ఉన్నత స్థాయికి తీసుకువెళ్లే దిశగా పనిచేయాలని తెలిపారు.ఈ డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల విడుదల కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ కళాశాల అధినేత డా. మారయ్య గౌడ్, తెలంగాణ విశ్వవిద్యాలయం ఆడిట్ సెల్ డైరెక్టర్ గంట చంద్రశేఖర్, పరీక్షల నియంత్రణ అధికారి కే. సంపత్ కుమార్, యూజీసీ డైరెక్టర్ ఆంజనేయులు, అడిషనల్ కంట్రోలర్లు శాంతాబాయి, సంపత్ పాల్గొన్నారు. అలాగే ఎస్ఎస్ఆర్ కళాశాల కరస్పాండెంట్ డా. ఎన్. హరిత గౌడ్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జి. శ్యాం కుమార్, అడిషనల్ కంట్రోలర్లు ఎం.డి. యూసుఫ్ సలీం, ఎస్. ప్రశాంత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిరిగిరి దిగంబర్ రావుకు సంతాప సభ.

**అంబేద్కర్ చౌరస్తాలో టీజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహణ.**



**బోధన్ జనవరి 08 (ప్రజాజ్యోతి)**

బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టీజేఏసీ ఆధ్వర్యంలో టీజేఏసీ కోశాధికారి, మాతృశ్రీ విద్యాసంస్థల కరస్పాండెంట్ సిరిగిరి దిగంబర్ రావుకు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు, విద్యావేత్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిరిగిరి దిగంబర్ రావు విద్యారంగానికి చేసిన సేవలను వక్తలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ నాయకులు, ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డును కబ్జా చేసి అక్రమ ఇంటి నిర్మాణం

**పట్టించుకోని కమిషనర్**

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 8**

నిజామాబాద్ జిల్లాభీంగల్ మున్సిపాలిటీలో అధికారుల నిర్లక్ష్యం

భీంగల్ మున్సిపాలిటీ పరిధిలో శ్రీరామ్ నగర్ కాలనీ రోడ్డును కబ్జా చేసి అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్న ఘటన కలకలం రేపుతోంది. మున్సిపల్ రికార్డుల ప్రకారం రహదారి కోసం కేటాయించిన స్థలాన్ని ఆక్రమించి, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.రోడ్డు వెడల్పు తగ్గిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా పాఠశాల పిల్లలు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు మున్సిపల్ కమిషనర్ బేకరీల పైన అరటిపండ్ల స్టాల్ ల పైన ఉన్న శ్రద్ధ మున్సిపల్ లో రోడ్డు అక్రమాలు కబ్జాలు చేస్తున్న పట్టించుకోని అధికారి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ చెప్పినప్పటికీ చర్య తీసుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు



తీసుకుని, రోడ్డును పూర్తిగా స్వేచ్ఛ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# హెల్మెట్ వినియోగంపై అవగాహన.

**బోధన్ జనవరి 08 (ప్రజాజ్యోతి)**

రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బోధన్ పట్టణంలో ఆర్టీఏ మరియు ఎల్ అండ్ ఓ పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచన్‌పల్లి చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రాణ రక్షణకు ఇది తప్పనిసరి అని అధికారులు వివరించారు. ప్రజలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతకు సహకరించాలని సూచించారు.



# కల్దుర్కిలో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం.

**కాపర్ వైర్లు, ఆయిల్ ఎత్తుకెళ్లిన దుండగులు.**

**బోధన్ జనవరి 08 (ప్రజాజ్యోతి)**

బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామ శివారులో బుధవారం అర్ధరాత్రి దుండగులు రెచ్చిపోయారు. వ్యవసాయ క్షేత్రాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి, అందులోని కాపర్ వైర్లు, ఆయిల్‌ను ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన కౌలు రైతు రాము గురువారం ఉదయం పొలానికి వెళ్లగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. వెంటనే ఆయన ట్రాన్స్‌కో ఏఈకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సాగు నీరందే కీలక సమయంలో ఇలాంటి విద్యుత్ పరికరాల చోరీలు జరగడం వల్ల పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# సిగ్గులేదా..కుక్క జాతి.. పనికిమాలినోళ్లు

-గురుకులంలో తిట్ల పురాణం
- జుట్టు పట్టి కొడుతున్న వైనం.
- రోడ్డెక్కిన విద్యార్థినులు.
- ఇంగ్లీష్ టీచర్ పై ఆరోపణలు.
- ఉన్నతాధికారి అండదండలెందుకు.?
- బోధన్ గురుకులంలో ఉద్రిక్తత.
-తల్లితండ్రుల్లో భయాందోళన.






**బోధన్, జనవరి 08 (ప్రజాజ్యోతి):**

అక్షరాలు నేర్పాల్సిన చేతులు ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయి. విద్యాబుద్ధులు చెప్పాల్సిన నోరు.. అసభ్య పదజాలంతో విషం చిమ్మింది. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి శివారులోని బోధన్ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల వేదికగా ఏడాది కాలంగా సాగుతున్న 'మానసిక యుద్ధం' చివరకు బద్దలైంది. ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు రజినీపై వేధింపుల ఆరోపణలు చేస్తూ, విద్యార్థినులు తమ ఆవేదనను నిరసన రూపంలో వీధుల్లోకి తెచ్చారు.

**తరగతి గదిలో నోటి దురుసు**

విద్యార్థినులు కన్నీటితో వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇంగ్లీష్ బోధించే రజిని అనే ఉపాధ్యాయురాలు తరగతి గదిలోనే విద్యార్థినుల పట్ల అత్యంత అమానుషంగా ప్రవర్తించేవారు. మాటలతో దాడి చేసేవారు. "సిగ్గులేని జన్మలు, కుక్క జాతి, బర్రె జాతి, పనికిమాలిన మంద" అంటూ విద్యార్థినుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా దూషించడం సదరు ఉపాధ్యాయురాలికి నిత్యకృత్యమైంది.

**జుట్టుపట్టి కొడుతూ:**

కేవలం మాటలతోనే కాకుండా, విద్యార్థినుల జుట్టు పట్టుకుని కొట్టిన సందర్భాలు కూడా ఉన్నాయని, వీటిని బయటకు పొక్కనీయకుండా గురుకుల అధికారులు జాగ్రత్త పడ్డారని విద్యార్థినిలు ఆరోపిస్తున్నారు.

**చదువు గాలికి.. భవిష్యత్తు ప్రశ్నార్థకం!**

ముఖ్యంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులే లక్ష్యంగా ఈ టీచర్ వేధింపులు సాగుతున్నాయని తెలుస్తుంది. "బోధన కంటే దూషణలే ఎక్కువగా ఉన్నాయి. ఈ మానసిక హింస మధ్య పరీక్షలు ఎలా రాయాలి? మా భవిష్యత్తు ఏమైపోవాలి?" అని విద్యార్థినులు కన్నీటి పర్యంతమయ్యారు. ఏడాది కాలంగా అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతోనే, విసిగిపోయి కళాశాల గేటు వద్ద నిరసనకు బైఠాయించామని విద్యార్థులు స్పష్టం చేశారు.

**ప్రిన్సిపల్ రంగప్రవేశం.. తాత్కాలిక చర్యలు:**

ఉద్రిక్తత పెరగడంతో ప్రిన్సిపల్ గంగా శంకర్ రంగంలోకి దిగారు. బాధితుల ఫిర్యాదు మేరకు సంబంధిత ఉపాధ్యాయురాలిని వివరణ కోరారు. ప్రాథమిక చర్యగా ఆమెను రెండు రోజుల పాటు విధుల నుంచి తప్పించి సెలవుపై పంపారు. రేపు (శుక్రవారం) గురుకుల సెక్రటరీ స్వయంగా కళాశాలకు రానున్నారని, పూర్తిస్థాయి విచారణ అనంతరం తదుపరి చర్యలు ఉంటాయని ప్రిన్సిపల్ తెలిపారు.

**ప్రశ్నల వర్షం.. అధికారుల నిర్లక్ష్యం ఎవరి కోసం?**

గురుకుల పాఠశాలలో జరిగిన ఘటన జిల్లాలో తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై పలు ప్రశ్నలు ఉదయించాయి.

లి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయిని రజిని, గురుకులాలకు చెందిన ఓ ఉన్నతాధికారి పేరు చెప్పి, అందరికి బెదిరిస్తుందని, తరచూ ఆ ఉన్నతాధికారితో వీడియో కాల్ మాట్లాడుతూ, పరోక్షంగా అందరిని భయభ్రాంతులకు గురి చేసేదని విద్యార్థుల సంబంధీకులు చెబుతున్నారు.

ఏడాది కాలంగా వేధింపులు సాగుతున్నా ఉన్నతాధికారులు ఎందుకు మౌనం వహించారనేది ప్రశ్నార్థకంగా మారింది. విద్యార్థినుల భద్రతను గాలికి వదిలేసి, సదరు ఉపాధ్యాయురాలిని కాపాడుతున్నది ఎవరనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.

గతంలో ఇచ్చిన ఫిర్యాదులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేదా అని విద్యార్థుల తల్లితండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**విద్యార్థి సంఘాల హెచ్చరిక:**

ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయురాలిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి. గురుకుల గోడల మధ్య నలిగిపోయిన బాలికల ఆవేదనకు రేపు రానున్న గురుకులాల సెక్రటరీ ఇచ్చే తీర్పు న్యాయం చేకూరుస్తుందా? లేక తోటి ఉద్యోగికి కొమ్ముకాసి విచారణను నీరుగారుస్తారా? అన్నది వేచి చూడాలి.

# నేను ,ధర్మాన్ని నమ్ముతా ఆ దైవం నాకు తోడుంది

## నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్.



**బాల్కొండ ఆర్ సిప్రజా జ్యోతి జనవరి 8**

ఈరోజు మోర్తాడ్ మండల కేంద్రంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమావేశంలో మాట్లాడారు.

గత రెండు రోజులుగా తనపై జీఎస్టి విచారణ సందర్భంగా తనకు అండగా నిలిచిన బాల్కొండ నియోజకవర్గం ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొంతమంది జీఎస్టీ అధికారులు అత్యుత్సాహం వల్లే తన సంస్థ పై విచారణ జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో 12 శాతం మరియు మిగతా రాష్ట్రాలలో ఐదు శాతం జీఎస్టీని బస్సుల మీద యధావిధిగా కట్టేవారమని కానీ మొత్తం మీద 12 శాతం జీఎస్టీ కట్టాలని ఒత్తిడి చేశారని దానివల్ల 28 కోట్లు అదనంగా జీఎస్టి కట్టాలని తనపై తన సంస్థ పై విచారణ చేపట్టారని విచారణ సందర్భంగా తనను అరెస్టు చేయాలని చూసారని కోర్టుకు వెళ్లేసరికి ఒక వ్యక్తిని కావాలని ఇబ్బంది పెడుతున్నారని కోర్టు గ్రహించి తనను అరెస్టు చేయవద్దని జడ్జిమెంట్ ఇచ్చిందని అన్నారు. ఆరెంజ్ ట్రావెల్స్ సంస్థ నిష్పక్షపాతంగా నిజాయితీగా ప్రభుత్వానికి కట్టాల్సిన పనులన్నీ కడుతుందని ఇది కేవలం వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకు మాత్రమే విచారణ జరిగిందని ఆయన అన్నారు. విచారణ సందర్భంగా టీ న్యూస్ మరియు నమస్తే తెలంగాణ పత్రికలు తనను ఎక్కడికి తీసుకెళ్తే అక్కడికి వచ్చి విషయాన్ని రాజకీయం చేయాలని చూశాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నన్ను వ్యక్తిగతంగా బదనం చేయాలని చూశారని కానీ అది సాధ్యపడలేదని కోర్టు తీర్పు తర్వాత వెంటపడ్డ టీవీ ఛానళ్లు ఒక్కటి కూడా కనిపించకుండా మాయమయ్యాయని అన్నారు. కావాలని మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి గతంలోని తన పరిచయాలను వాడుకొని వారి టీవీ ఛానల్లలో మరియు బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయించారని కోర్టు తీర్పే వారందరికీ చెంపపెట్టు అయిందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఇసుకను తక్కువ ధరకు అందిస్తే వారి కళ్ళు మండుతున్నాయని వారి హయాంలో 6 వేలకు తక్కువ ధరకు ఇసుక ఏనాడు లేదని ఇప్పుడు 3000 లోపు వస్తే వారు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. తక్కువ ధరకు ఇసుకను అందిస్తే ఇసుక మాఫియా అని అంటున్నారని ప్రశాంత్ రెడ్డికి దమ్ముంటే చర్చకు రావాలని అన్నారు

లిబట్టాపూర్ లో క్రషర్ ద్వారా పదివేల క్యూబిక్ మీటర్లకు అనుమతులు తీసుకొని ఐదు లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వి ప్రభుత్వానికి చుట్టుపక్కల రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసిన చరిత్ర ప్రశాంత్ రెడ్డిది అని ఇలా అదనంగా క్యూబిక్ మీటర్లు తవ్వి ప్రభుత్వానికి 112 కోట్ల రూపాయలు బకాయి ఉన్నాడని అలాగే కరెంటు బిల్లుల ద్వారా 52 లక్షలు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందని ఆయన తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పటికీ ఏనాడు కక్షపూరితంగా వ్యవహరించలేదని మేము వీటిపై విచారణ జరపాలని ఎవరి మీద ఒత్తిడి తేలేదని ప్రశాంత్ రెడ్డి ధర్మ సూత్రాలు చెబుతూ దొమ్మరి వేషాలు వేస్తున్నాడని అన్నారుసంక్రాంతి లోపు ఏ తారీకునైనా తీసుకొని ముఖాముఖి చర్చా వేదిక పెట్టాలని సమయం తేదీ తెలపాలని ఎవరు అవినీతిపరుడు ఎవరు బకాసురుడు తేల్చుకుందామని ఒకవేళ చర్చకు రాకుంటే బట్టాపూర్ దొంగగా ప్రశాంత్ రెడ్డికి బాల్కొండ నియోజకవర్గ ప్రజల తరపున నామకరణం చేస్తామని అన్నారు. ఇకనైనా ప్రశాంత్ రెడ్డి చిల్లర వేషాలు దొంగ పనులు మానుకొవాలని 120 కోట్లు ఖర్చుపెట్టి గెలిచి ఇంకా ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆ దొంగ పనులు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# అటవీశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

## సిరికొండ డిప్యూటీ రేంజ్ అధికారి గంగారం

**నిజామాబాద్ రూరల్: జనవరి, 8 (ప్రజాజ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం అటవీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అటవికి నిప్పుఉనివారణ చర్యలు అనే అంశంపై ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ అటవీ శాఖ అధికారి గంగారాం విద్యార్థులకు వివరించారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో అడవుల్లో చెట్లు ఆకులు రాల్చే కాలం ఉంటుందని, దీనిని ఆకురాల్చు కాలంగా పిలుస్తారని తెలిపారు. ఈ సమయంలో కొందరు నిర్లక్ష్యంగా అడవికి నిప్పు పెట్టడం వల్ల విలువైన అటవీ సంపదకు భారీ నష్టం జరుగుతోందని అన్నారు. అంతేకాకుండా అడవుల్లో నివసించే వన్యప్రాణులకు తీవ్ర హాని కలుగుతోందని, ఆహారం కోసం అవి గ్రామాల వైపు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వివరించారు. అటవీ ప్రాంతాల్లో నిప్పు పెట్టడం నేరమని, ప్రతి ఒక్కరూ అటవీ సంరక్షణకు బాధ్యత వహించాలని గంగారాం విద్యార్థులకు సూచించారు. విద్యార్థులే భవిష్యత్తు రక్షకులని, అడవులను కాపాడడంలో వారు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. బోజారం, ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పని ప్రదేశాల్లో మహిళల రక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమం

**నిజామాబాద్ రూరల్: జనవరి, 8 (ప్రజా జ్యోతి)**

తెలంగాణవిశ్వవిద్యాలయం మెయిన్ క్యాంపస్‌లోని బాలికల వసతి గృహంలో గురువారం లిపని ప్రదేశాల్లో మహిళల రక్షణ చట్టం (పోష్ చట్టంఉ2013)లిపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళల గౌరవం, భద్రత పనిచేసే ప్రతి ప్రదేశంలో తప్పనిసరిగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాంబాబు గోపిశెట్టి మాట్లాడుతూ, రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం భారత ప్రభుత్వం 2013లో పోష్ చట్టాన్ని అమలు చేసిందన్నారు. మహిళలు పని చేసే ప్రదేశాల్లో భద్రత, గౌరవం కల్పించడం ప్రతి సంస్థ బాధ్యత అని స్పష్టం చేశారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో పని ప్రదేశాల్లో మహిళల రక్షణకు ప్రత్యేకంగా అవగాహన సెల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అవగాహన సెల్ అధ్యక్షురాలిగా ఉన్న ఆచార్య కరిమిండ్ల లావణ్య మాట్లాడుతూ, సమాజంలో మహిళలపై జరిగే ఏవైనా దుశ్చర్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. పదిమందికి మించిన ఉద్యోగులు ఉన్న ప్రతి సంస్థలో తప్పనిసరిగా ఇంటర్నల్ కమిటీ ఉండాలని, పని ప్రదేశాల్లో ఎదురయ్యే ఇబ్బందులను ఆ కమిటీకి నిర్భయంగా తెలియజేయాలని సూచించారు. మహిళల గౌరవానికి భంగం కలిగించే ప్రవర్తన నేరమనే అవగాహన ముందుగానే ఉండాలని అన్నారు.

ప్రాముఖ్య న్యాయవాది కవితా రెడ్డి పోష్ చట్టంపై అవగాహన కల్పిస్తూ, 1997లో సుప్రీంకోర్టు ఇచ్చిన విశాఖ గైడ్‌లైన్స్ ఆధారంగా ఈ చట్టం రూపొందించబడిందని వివరించారు. ఏ మహిళైనా తన పని ప్రదేశంలో భయం లేకుండా పనిచేయాలన్నదే ఈ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశమని




తెలిపారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ఉ1 ప్రోగ్రాం ఆఫీసర్ స్వప్న మాట్లాడుతూ, భయం లేని వాతావరణంలోనే ప్రగతి సాధ్యమని, మహిళలు సురక్షతంగా ఉన్నప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ఉ4 ఆఫీసర్ డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ, పోష్ చట్టం కేవలం మహిళల కోసమే కాకుండా ఆరోగ్యమైన సమాజ నిర్మాణానికి అవసరమైన చట్టమని పేర్కొన్నారు. పని చేసే ప్రదేశాల్లో సరైన అవగాహన ఉంటే సమస్యలు తలెత్తవని అన్నారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ఉ1, యూనిట్ఉ4 మరియు పని ప్రదేశాల్లో మహిళా అవగాహన సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్ డాక్టర్ జ్యోత్స్న, వివిధ శాఖల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేశ అభివృద్ధిలో మహిళలు కీలకపాత్ర

**ఉజ్వల సమాజ నిర్మాణానికి మహిళా సాధికారతే పునాది**

**ఎంపీడీఓ కె.ఆర్ మనోహర్ రెడ్డి**

**నిజామాబాద్ రూరల్: జనవరి, 8 (ప్రజా జ్యోతి)**

దేశ అభివృద్ధిలో మహిళా సాధికారత కీలక పాత్ర పోషిస్తుందని, జనాభాలో సగభాగం ఉన్న మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ కుటుంబం నుంచి ప్రభుత్వ స్థాయి వరకు క్రియాశీలకంగా పాల్గొన్నప్పుడే స్థిరమైన, సుసంపన్నమైన సమాజం ఆవిర్భవిస్తుందని సిరికొండ మండల అభివృద్ధి అధికారి కె.ఆర్. మనోహర్ రెడ్డి అన్నారు. మహిళా సాధికారత ఉజ్వల సమాజ నిర్మాణానికి మణిహారమని ఆయన పేర్కొన్నారు.సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని, సామాజిక శాస్త్రవేత్త మాత సావిత్రిబాయి పూలె 195వ జయంతిని పురస్కరించుకుని సత్యశోధక్ ఉత్తమ మహిళా ఉద్యోగిని అవార్డుకు ఎంపికైన సిరికొండ మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపీఎం) యం. సువర్ణ, చిన్న వాల్గోట్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ. శరణ్యలను గురువారం సత్యశోధక్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మనోహర్ రెడ్డి సత్య శోధక్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్యతో కలిసి అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, సామాజిక రుగ్మతలను రూపుమాపడంలో, విద్యా వ్యాప్తిలో,



సమాజ అభ్యున్నతిలో మహాత్మ జ్యోతిరావు పూలె, సావిత్రిబాయి పూలె దంపతుల త్యాగం మరువలేనిదన్నారు. వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు తమ బాధ్యతలను అంకితభావంతో, నిబద్ధతతో నిర్వర్తించినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె. సాల్మన్, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు యం. బాలయ్య, సత్యశోధక్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

**ధర్పల్లి :జనవరి /8 (ప్రజా జ్యోతి)**

ధర్పల్లి మండలం రామడుగు గ్రామంలో శ్రీ విజ్ఞాన్ హై స్కూల్ యాజమాన్యం. అంతర్జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు ధర్పల్లి మండలం రామడుగు గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవాణ శాఖ అధికారి బి కిరణ్ కుమార్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి చిన్నపిల్లలకు బండి ఇవ్వద్దు, మద్యం తాగి బండి నడపొద్దు ఇప్పటివరకు ఒక లెక్క ఇప్పటినుంచి ఒక లెక్క ట్రాఫిక్ రూల్స్ ఎవరైనా పాటించాల్సిందే ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే

ఫైన్ మాత్రం పదివేల రూపాయల పైనే ఇంకా అదనంగా జైలు శిక్ష కూడా పడుతుంది ఎందుకంటే ఇప్పుడు అంతా ఆన్లైన్ నడుస్తుంది కాబట్టి ఎవరిని వదిలిపెట్టారు ట్రాఫిక్ రూల్స్ అందరికీ సమానం అని ఆయన అన్నారు

స్కూల్ పిల్లలకు రోడ్డు భద్రత పై అవగాహన కలిపించారు

ఈ కార్యక్రమంలో కె.వాసుకి, బి.పవన్, కళ్యాణ్ మరియు రామడుగు సర్పంచ్ పార్వతి రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ లోలం రాజేశ్వర్, విలేజ్ కమిటీ సభ్యులు చైర్మన్ గోవింద్ గారి రాజన్న, రాజారెడ్డి,నాగేశ్ రెడ్డి శ్రీనివాస్, వినయ్, సాయికుమార్ పాఠశాల కరస్పాండెంట్ కల్లెడ రాజు రెడ్డి, హెడ్మాస్టర్ కల్లెడ



సుజాత, పాఠశాల ఇంచార్జ్ నరేష్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## కొండాపూర్ఉకామారెడ్డి ప్రధాన రహదారిపై పిచ్చి మొక్కల తొలగింపు

**నిజామాబాద్ రూరల్: జనవరి, 8 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని కొండాపూర్ నుంచి కామారెడ్డి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా విస్తరించిన పిచ్చి మొక్కలను గురువారం గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్ తొలగించారు. రహదారిపై ప్రయాణికులకు దృశ్యాంతరాయం కలగకుండా, వాహనదారుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రహదారి శుభ్రతతో పాటు గ్రామాభివృద్ధికి ఇలాంటి పనులు నిరంతరం కొనసాగిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.



## గురుకులం ఎదుట విద్యార్థి సంఘాల ధర్నా.

**ఉపాధ్యాయురాలిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్.**



**బోధన్ జనవరి 08 (ప్రజాజ్యోతి)**

గురుకులంలో విద్యార్థినులపై అసభ్య పదజాలం ఉపయోగిస్తూ మానసికంగా వేధించిన ఉపాధ్యాయురాలిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టీజీవీపీ, ఏఎస్‌బీ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎడపల్లి శివారులో గల బోధన్ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ఎదుట గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాలికలపై దురుసు ప్రవర్తన ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. గురుకులాల్లో విద్యార్థినుల భద్రత, మానసిక ఆరోగ్యంపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. సంబంధిత ఉపాధ్యాయురాలిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో విద్యార్థి సంఘాల నాయకులు ఏ ఎస్ బి జిల్లా అధ్యక్షులు నాగరాజు, తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలె నాగేష్, డివిజన్ కార్యదర్శి నిఖిల్, నవనీత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిబిలోలి లో ఉచితంగా వ్యాధి నివారణ టీకాలు

**రెంజల్, జనవరి 08(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలంలోని తాడిబిలోలి గ్రామంలో సర్పంచ్ తెలంగాణ శంకర్ ఆధ్వర్యంలో మేకలు గొర్రెలకు ఉచితంగా వ్యాధి నివారణ టీకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి విట్టల్ మాట్లాడుతూ రేంజర్ మండలంలోని తాడిబిలోలి గ్రామంలో మేకలకు గొర్రెలకు ఉచితంగా వ్యాధి నివారణీకలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఇందులో భాగంగానే గ్రామంలో ని 254 గొర్రెలు 96 మేకలకు ఉచితంగా వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుద్దుస్, జూనియర్ పశు వైద్యాధికారి గంగరాజు, గ్రామ పంచాయతీ కారోబార్ అనంతరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

